# అభివృద్ధి చేశాను.. ఆదరించండి

★ పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే బీరం

★ అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

పెంట్లవెల్లి, నవంబర్15: కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశాను.. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా ఆశ్వీరదించాలని బీఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి, వేయించాలని కోరారు. అంతకు ముందు గంగమ్మ ఆలయం,పెద్దమ్మ(అమ్మమ్మ) ఆలయాల్లో కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాదారులను ఆప్యాయంగా పలకరించి అతి తక్కువ కాలంలోనే మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను మరోమారు ఎమ్మెల్యేగా ఆశ్వీరదించాలని కోరారు. గత 19 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు చేయలేని అభివృద్ధి పనులను అతి తక్కువ కాలంలో చేసి చూపానని అన్నారు. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, స్థానికులు బీరం వెంట ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల పాటలకు బీరం, కార్యకర్తలు కూడా నృత్యాలు చేశారు. అనంతరం జై తెలంగాణ...జై కేసీఆర్...జై బీరం హర్షవర్ధన్‌రెడ్డి అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించే యువ నాయకుడు కావాలా?.. మాయమాటలు చెప్పి మోసం చేస్తూ వస్తున్న జిత్తులమారి జూపల్లి కృష్ణారావు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం జటప్రోల్, గోప్లాపురం, శింగవరం గ్రామాల్లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, గౌరారం వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మతీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, విండో చైర్మన్ విజయరామారావు, మంచాలకట్ట, గోపులాపురం, జటప్రోల్, మల్లేశ్వరం గ్రామాల సర్పంచులు విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్కే ఖాజా, తిరుపాటి నాగరాజు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు, మండల యూత్ అధ్యక్షుడు రమణయాదవ్, నాయకులు శేషేంద్రప్రసాద్, హన్మంత్, బత్తిని రాము, రాజు, యాగౌస్, రామకృష్ణ, భాస్కర్, మూబీన్ ఉన్నారు.



పెంట్లవెల్లిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి నృత్యం చేస్తున్న ప్రజలు, కార్యకర్తలు

## అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌కే సాధ్యం

★ ఇంటింటి ప్రచారంలో ఎంపీ రాములు



కొల్లాపూర్ 4వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఓటును అభ్యర్థిస్తున్న ఎంపీ రాములు, నాయకులు

కొల్లాపూర్, నవంబర్ 15: కేసీఆర్ నేతృత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో 60ఏళ్లలో జరుగని అభివృద్ధి, సంక్షేమం తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ పాలనలోనే జరిగిందని కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ పస్పులకృష్ణ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆవార్డులో రూ,80లక్షలతో ఏర్పాటు చేసిన పార్కును పరిశీలించి సంతృప్తి చెందడంతో రాములును కౌన్సిలర్ పస్పులకృష్ణ,బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖరాచారి శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. ఆ కాంగ్రెసోళ్ల మాటలకు మోసపోవద్దని చెప్పారు. అభివృద్ధి ప్రదాత, యువనాయకుడు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కి కారుగుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపిచాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్‌కు చెందిన తగరం కురుమయ్యకు గులాబీ కండువేసి ఎంపీ రాములు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్‌సభ్యుడు రుక్మద్దిన్, బీఆర్ఎస్ నాయకులు పురేందర్, శివకుమార్, శీలం వెంకటేష్, పస్పులకురుమయ్య, చిన్నకురుమయ్య, మధు ఉన్నారు. అలాగే పట్టణంలోని 11వవార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి పలుకరాముడు ఆధ్వర్యంలో ఆ వార్డు యువకులు 20మంది బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం సతీమణి విజయమ్మ, ఎంపీ రాములు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## చిన్నారికి స్నానం చేయించిన ఎంపీ

కొల్లాపూర్,నవంబర్ 15: నాగర్‌కర్నూల్ ఎంపీ, కొల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రాములు బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని 4వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ క్రమంలో ఉస్సేన్, వైజయంతి దంపతుల ఏడాదిన్నర పాపకు తల్లి తలంటి స్నానం చేయిస్తుండగా, అక్కడికి వెళ్లిన ఆయన కారు గుర్తుకు వేసి గెలిపించాలని కుటుంబ సభ్యులను అడుగుతూ పాపకు స్నానం చేయించారు. దీంతో పాప తల్లిదండ్రులు సంబురపడిపోయారు.

## బూత్ కమిటీల ఎంపికపై అవగాహన



బూత్ కమిటీల సభ్యులతో మాట్లాడుతున్న అధ్యక్షుడు గణేశ్‌రావు

పెదకొత్తపల్లి, నవంబర్ 15: మండల కేంద్రం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి బూత్ కమిటీ ల ఎంపికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గణేశ్ రావు మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో బూత్ కమిటీ లో పది మంది సభ్యులను ఎంపిక చేసి జిల్లా రాష్ట్ర కార్యాలయానికి నివేదికలు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. బూత్ కమిటీ సభ్యులు గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలుపాలని ఆయన అన్నారు. ఓటింగ్ రోజు బూత్ కమిటీ నెంబర్లు ప్రతి వ్యక్తి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి కారు గుర్తుకు ఓటు వేసేటట్లు అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం నుండి దాదాపు 300 మంది బూత్ కమిటీ సభ్యులను నియమించినట్లు ఆయన తెలిపారు. బూత్ కమిటీ సభ్యులు ప్రతిరోజు గ్రామాలలో ఉధృతంగా ఇంటింటి ప్రచారాలు నిర్వహించి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు తెలుపాలని ఆయన కోరారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి అత్యధిక మెజార్టీని సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

# కొల్లాపూర్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్

★ టీపీసీసీ మహిళాకాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తిరుమతమ్మగౌడ్ ★ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్

★ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తిరుపతమ్మగౌడ్, కృష్ణయ్యగౌడ్, సత్యం

కొల్లాపూర్,నవంబర్ 15;కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి భారీ దెబ్బ తగిలింది. ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కాటమోని తిరుపతమ్మగౌడ్,ఆమె భర్త బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటమోని కృష్ణయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకుడు తాళ్ల సత్యం ఆ పార్టీని వీడారు.హస్తం పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి స్థానం లేకపోవడం,కేవలం డబ్బులు వెదజల్లే పారాచూట్ నాయకులకు టికెట్లు ఇచ్చే సంస్కృతి పట్ల విరక్తి చెంది వారిద్దరు దంపతులతో పాటు తాళ్ల సత్యం హస్తం పార్టీని వీడారు. సోమవారం రాత్రి మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా;వీ,శ్రీనివాస్‌గౌడ్,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గులాబీకండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్,సింగిల్‌విండో చైర్మన్ పెబ్బేటికృష్ణయ్య.నర్సాయపల్లి సర్పంచ్ కొమ్మ సత్యంయాదవ్,తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌లోకి కల్వరాల కాంగ్రెస్ నేతలు

వీపనగండ్ల, నవంబర్15: మండలం లోని కల్వరాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలతో పాటు 20 మంది బీఆర్ఎస్‌లో చేరడంతో గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సాదారంగా ఆహ్వానించారు. చేరిన వారిలో ప్రధాన నేతలు రమేష్, బాల వెంకటయ్య, పెంటయ్య, వెంకటస్వామి, తిరుపతయ్య, ఆంజనేయులతో పాటు 20 మంది బీర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్య నారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు ఎండీ సర్ధార్,కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి కృష్ణారావు అనుచరుడు చేరిక

పాన్‌గల్,నవంబర్15;రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బుధవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీమంత్రి జూపల్లి అనుచరుడు పాన్‌గల్ మాజీ ఎంపీటీసీ మంగదొడ్డి రాంచందర్ యాదవ్‌లతోపాటు శాగాపుర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ చెందిన వారు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, విండో వైస్ చైర్మెన్ బాలయ్య, ఎంపిటిసి సుబ్బయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు హాలీం, నాయకులు జ్యోతినందన్ రెడ్డి, తిరుపతయ్యయాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన



వెంకటాంపల్లి, చెల్లెపాడు ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న రంగినేని అభిలాష్‌రావు

చిన్నంబావి, నవంబర్ 15: బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రంగినేని అభిలాష్‌రావు అన్నారు. బుధారం రంగినేని అభిలాష్‌రావు తన స్వగ్రామమైన వెంకటాంపల్లి, చెల్లపాడు గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి రావడంతో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భీరం హార్షవర్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విదాలుగా ఎమ్మెల్యే భీరం ఎంతో అభివృద్ది చేశారని, ఆయనను గెలిపించుకొని మరింత అభివృద్దిని సాధించుకుందామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని అందుకు ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రతి గడపకు తిరుగుతు సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ముందుగా గ్రామం లోని ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రంగినేని అభిలాష్‌రావు కుటుంబ సభ్యులు ప్రమీలమ్మ, చందన, మాజీ సర్పంచు నరసింహ, ఉప సర్పంచు కృష్ణంనాయుడు, నాయకులు చిన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, నరసింహ, జేవీకే నాయుడు , మహేష్, బాలకృష్ణ, రవి, జగదీష్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఉన్నారు.